# వేసవి సాయంత్రం....

**సూర్యుడు అస్తమించి అరగంటకు పైగా దాటినా అతని తీవ్ర కిరణాల తాలూకు జేగురు రంగు ప్రకృతి నంతా ఆవరించే వుంది.**

ఊరంతా దీపాలు వెలిగేయి ఆ వీధిలో తప్ప!

ఆ వీధిలో ఎప్పుడూ దీపాలు వెలగవు! కాని అది మునిసిపాలిటీ వారి తప్పుకాదు.

వాళ్ళెప్పుడు తిరిగి బల్బులు వేసినా రాత్రి పూట ఆ వీధిలోకి జొరబడే రసిక శిఖామణులు పిల్లల చేతిలో పదిపైసలు పెట్టి వాటిని మర్నాటికి ఎగ్జిస్టెన్స్ లేకుండా చేస్తారు. పగలు ఆ వీధిలో నడిస్తే పరువుపోతుందనుకునే చాలమంది చీకటి పడగానే ఆ వీధిలోక రావడానికి తహతహలాడి పోతారు.

దీపాల్లేనందు వలన ఆ వీధి కొచ్చిన నష్టం ఏమీ లేదు. థౌసండ్ వాట్స్ బల్బుల్లాంటి అమ్మాయిలు తమ వంపుసొంపుల్ని చూపిస్తూ గుమ్మాలకి జేరబడి ఆ వీధిని పట్టపగలు చేసేస్తారు.

చీకటి పడుతుండగా చైతన్యాన్ని నింపుకునే ఆ వీధిలోకి రంగరాజు మల్లెపూల బండి ప్రవేశించింది.

వీధంతా గుప్పుమంది పూలవాసనతో.

వీధి తలుపులు ఓరగా తెరచుకున్నాయి.

రకరకాల వయసుల్లో వున్న అమ్మాయిలు వంటి బిగువుల మీద ఉండిలేనట్లు జారిపోతున్న ఓణీల్ని సరిచేస్తున్నట్లు నటిస్తూ చేత పళ్లేలు పుచ్చుకుని రంగరాజు బండి మీదకి ఎగబడ్డారు.

రంగరాజు డబ్బాలోని నీళ్లు పూలమీద జల్లి బంగారం లా తూస్తున్నాడు మల్లెపూలని.

"రంగరాజు మావకి ఆశ జాస్తి పెరిగి పోయింది. పూల మీద నీళ్లు దిమ్మరించేస్తున్నాడు బరువెక్కి పోవాలని!" అంది ఓ కొంటె కోణంగి. రంగరాజు వంక చూసి ఓరగా నవ్వుతూ.

రంగరాజు ఆ అమ్మాయివైపు చూసి నవ్వి "నీకు మాత్రం డబ్బంటే ఆశలేదంటే నిరుడు గౌన్లు తొడుక్కునే దానివి ఈ యేడు సూపరేసినట్లు ఝామ్మంటూ పెరిగిపోయి సీరలు కట్టి బిజినెస్ లోకి డైరక్టుగా దిగిపోయేవు." అన్నాడు చమత్కారంగా.

రంగరాజుకి దగ్గరదగ్గరగా అరవై యేళ్ళుంటాయి. ఆ వీధిలో వాళ్ళ అమ్మలకి, అమ్మమ్మలకి కూడ అతనే పూలమ్మేవాడు.

ఆ వీధి పట్ల అతనికొక వాత్సల్యం. అనుబంధమూ వున్నాయి. దూరంగా వుండి అందరూ అసహ్యించుకునే ఆ వీధిపట్ల అతనికి జాలి, సానుభూతి వున్నాయి.

రంగరాజు మాటకి ఆ పిల్ల వెయ్యి వంకర్లు తిరిగి నవ్వింది. ఎదటివాడి పర్సునే తప్ప వయసుని గమనించ కూడదనే తమ వృత్తిధర్మాన్ని చిన్న వయసులోనే జీర్ణించుకున్న ఆ పిల్లని చూసి మొదట కాస్త నివ్వెరపోయినా "నీ సిగదరగ నాదీ యాపారమేనా నీ నవ్వులకి పువ్వులనే రాలవు" అని బండి ముందుకు తోసేడు రంగరాజు.

పిల్లలంతా గలగలా నవ్వేరు!

వీధంతా కళకళ లాడింది.

ఎదురుగా అరుగుమీద కిన్నెరసాని విడివడిన జుట్టుని ముడి చుట్టుకుంటూ నవ్వుతున్న అమ్మాయిలవైపు చూసింది.

రకరకాల తయారుల్లో ప్రపంచంలో ఆనందమంతా తమ స్వంతమే నన్నట్లు చేపపిల్లల్లా త్రుళ్ళిత్రుళ్ళి పడుతున్నారు వాళ్ళు.

మనసుకి పదిరెట్లు వయసెదిగిన అమాయకులు!

డబ్బుమదంతో రకరకాల రుచులకోసం వేటాడే విటులకి ఆహారమవుతున్న బలిపశువులు!

కిన్నెర జాలిగా చూస్తోంది వాళ్ళవైపు!

రంగరాజు అరుగుమీద ఆలోచనలతో కూర్చున్న కిన్నెరవైపు చూసేడు.

"ఏమ్మా, కన్నెరసానమ్మా, నీకు పూలొద్దా!" అంటూ పరామర్శించేడు,

కిన్నెర అతని వేపు చూసి 'వద్దు' అన్నట్లు తల అడ్డంగా వూపింది.

"అక్కకి పూలెందుకు? అదొక దండగ! అక్కకిప్పుడు బేరాల్లేవు." అంటూ వెటకారంగా నవ్విందొక పిల్ల.

## ఆ తియ్యని రోజులింక రావేమో



రంగరాజు ఆ అమ్మాయివైపు సీరియస్‌గా చూసి "కిన్నెరసానమ్మ కిలకిల నవ్వితే మీరంతా ఊరు ఖాళీచేసి పోవల్సిందే! ఆ యమ్మ ఊఁ అనకనే మీకు గిరాకీలు." అన్నాడు.

"నువ్వేని చెప్పి ఏం లాభం రంగరాజూ! ఇప్పటి కన్నా 'ఊఁ' అంటే వళ్ళంతా బంగారం తొడుగు చేయిస్తానని పెదకాపుగారు రోజూ కబురెడతన్నారు. ఏం చెప్పినా ఉలకదు! పల కదు ఆ సచ్చినోడు మా గడప ఏ నిముషం తొక్కేడో గాని ఎందుగ్గాకుండాపోయింది! సంసారులు సొన్నయినా పర్లేదు గాని, సొన్ను సంసార్లయితే ఎందుగ్గాకుండా పోతారు! ముందు కాలం ముచ్చట్లు తలచుకొని ఎల్లకాలం పలుకునే సత్తెకాలపు మనుషులున్నారా ఈ కలికాలంలో?" అంది పారిజాతం ఏడుపు గొంతుతో.

పారిజాతం కిన్నెరసానికి పిన్నమ్మవుతుంది.

రంగరాజు కిన్నెరవైపు చూసేడు.

కిన్నెర పిన్నమ్మ మాటలు వినపడనట్లు కూర్చుంది నిర్లిప్తంగా.

"ఎవరి వృత్తి ధర్మం వాళ్ళది తల్లీ! ఈ యీదిలో కొచ్చిన వాడికి భోగం కావాలి! నువ్వు మనసిస్తానంటే యిచ్చుకునే వాడెవడూ వుండడా! వయసయిపోతే మీ ముకాలు సూసే వాళ్ళెవరు? మీ పిన్నమ్మ మాట యిని పెదకాపుకి కబురెట్టు, ఆ రాజుగాడి ఊసు మరసిపో!" అన్నాడు.

కిన్నెర తలదించుకుంది.

"పిచ్చితల్లి సంవత్సరంన్నర ఆడు తాడు కట్టిన మొగుళ్ళా ఉండిపోతే అంతా తన మీద ప్రేమేననుకుంది. ఆడు సుబ్బరంగా నిన్ను మరచిపోయి పెళ్ళాంతో కులుకుతున్నాడు. నీకెందుకు తల్లీ ఈ బెమలు! ఈ రోజు నేను పూలు ఊరికే యిచ్చెల్తాను. ఆయ్యేట్టుకుని నువ్వు నవ్వేవంటే యిది పెట్రోమాక్సు దీపాలెట్టినట్టు ఎలిగిపోద్ది" అంటూ రంగరాజు పూలు తూచి అరుగు మీద పోసేడు.

పారిజాతం ఆశగా కిన్నెరవైపు చూసింది.

రంగరాజు వెళ్ళిపోయేడు.

నల్లని మొహం మీద అద్దిన పౌడరులా వెలుగు పూర్తిగా అంతరించి పోయింది.

కిన్నెర తల విదిలించి పిన్నమ్మ వైపు చూసి "పూలు కట్టు" అంటూ పైకి లేచింది.

పారిజాతం ప్రాతఃకాలం పూచిన పువ్వులా విప్పారింది.

మల్లెపూలని కొంగులో కెత్తుకుంటూ "పెదకాపుకి కబురెట్టనా?" అంది ఆత్రుతగా.

కిన్నెరసాని అవుననలేదు; కాదనసూ లేదు.

ఆ మౌనాన్నే అంగీకారంగా తీసుకుని సంబరపడిపోయింది ముసలి పారిజాతం.

* * *

చాల రోజుల తర్వాత కిన్నెరసాని తన పొడవైన జుట్టు జడగ అల్లింది. ఆజడలో పారిజాతం తను అల్లిన మల్లెపూలని పెట్టింది.

నుదుట బొట్టుతో, వాలుకళ్ళకి దిద్దిన కాటుక రేఖలతో కిన్నెర ఇదివరకులాగలగలా పరిగెత్తే సెలయేరులా లేదుగాని, ఆటూపోటులని అధిగమించి పారే గంభీర వాహినిలా వుంది !

'అందమైన వాళ్ళు ఏడ్చినా అందమే.' అని పిస్తుంది ఆమెనుచూస్తే.

"నువ్వు నవ్వేవంటే సీకటడేసరికి యింటి ముందు క్యూ వుంటది. నువ్వు 'ఊఁ' అనక నడుంలేనిది. నడ్డిలేనిది చలాంమణయిపోతున్నారు. రేపట్నుండి రాత్రినుండి తెల్లారే వరకు బేరాల్లేక స్తంభాలట్టుకుని ఏలాడాల్సిందే." అంటూ వీధి జనాన్ని తిట్టిపోసింది పారిజాతం అక్కసుగా.

అప్పుడే తలుపు చప్పుడయింది.

"పెద్దకాపుగారనుకుంటాను. తలుపు తియ్యి! కాస్త నవ్వుతూ ఎచ్చరిగ్గా వుండు" అంటూ కిన్నెరసానిని హెచ్చరించి లోపల నడవాలోకి వెళ్ళి తలుపేసుకుంది పారిజాతం.

కిన్నెర అలాగే స్తంభించి పోయినట్లు నిలబడిపోయింది కాస్సేపు.

అఁ...!

శ్రీనుగాడు ఎలాగైనా,
అదృష్టవంతుడురా రోజా రేవతి,
లక్ష్మి, రాధిక, దుర్గా, శకుంతల
ఊర్వశి, అప్సర ఇలా ఒక్కొక్క...
"అయ్యబాబోయ్" మధ్యలో
అరిచాడు వాసు అసూయతో.
....థియేటర్స్‌లో సినిమాలు
చూసేస్తున్నాడురా?
వాసు: ఆ..అఁ....!

—అడవి శ్రీనివాసరావు
మచిలీపట్నం

మళ్ళీ తలుపు టకటక !

ఆమె స్పృహ తెచ్చుకున్నట్లయి మెల్లిగా తలుపు దగ్గరకి నడిచింది.

గడియ తీస్తుంటే ఆమె చేతులు చిత్రంగా వణికేయి !

తలుపులు తెరచుకున్నాయి.

ఆమె తల దించుకునే "రండి !" అంది.

"బావున్నావా ?" అతను లోపలికి అడుగు పెడుతూ అన్నమాటకు ఆమె ఉలిక్కిపడి తలయెత్తి చూసింది.

ఎదురుగా రాజు !

తనచేత ముద్దుగా రాజు అని పిలవబడే రాజశేఖరం !

కోపం, అసహ్యం, ప్రేమ, బాధ, ఆవేశం, ఆమె హృదయంలో అప్పటి కప్పుడు పుట్టి వెల్లువై ఒకదానితో మరొకటి పోటీ పడుతూ ఆమెను ముంచెత్తేయి ఆ క్షణం !

మరుక్షణం అవన్నీ కలిసి అశ్రురూపం దాల్చి ఆమె కళ్ళనుండి అశ్రువులుగా జలజలా రాలి పడటం ప్రారంభించేయి.


అతను లాలనగా నవ్వి ఆమెను కౌగలించుకోడానికి ప్రయత్నిస్తూ నేను వచ్చేశానుగా! ఆ రాక్షసి ఈసారి కూడానన్ను మోసంచేసింది. దానికి నా ఆస్తిమీదనే ప్రేమ. అందుకని ఆస్తి యిచ్చి దాన్ని వదలించుకున్నాను. ఇక నా జీవితం నీతోనే. వదలి వెళ్ళను" అన్నాడు ఆవేశంగా.

ఆమె మాట్లాడ లేదు. ఆమె కనుల నుండి నీళ్ళు వర్షాకాలపు వాగుల్లా ప్రవహిస్తూనే వున్నాయి.

చాలాకాలం తర్వాత తనని చూడటం వల్లనే ఆమె పరితపిస్తోందని అతను భావించేడు.

సుదీర్ఘ గ్రీష్మతాపానంతరం ఫెళ ఫెళలాడే ఆకాశంలా ఆమె హృదయంలో యుద్ధం జరుగుతోందనే ఆలోచన అతనికి కలగలేదు.

తన రాకతో, తన ప్రేమతో, తన స్పర్శతో ఆమె గాలితో రాజీపడిన మబ్బవుతుందని అతని భావన.



**మరి!**

'ఏమండీ కొత్త ఇల్లు దొరికతున్నారా?' అడిగాడు కదుపోయే దానయ్య.

"కొత్త ఇల్లు కాక పాత ఇల్లు కదతానా" అంటూ చిటపటలాడి పోయేడు అగ్నిహోత్ర వధాన్లు.

-అడవి శ్రీనివాసరావు
మచిలీపట్నం

అతను ఆమెను ఆర్తిగా కౌగలించుకుని ఆమె కళ్ళు తుడిచేడు. ఇంకెప్పుడూ వదలి వెళ్ళనని చెవిలో గుసగుస లాడేడు. ఆమె అతన్ని ప్రతిఘటించలేదు. ఉక్రోషంగా తిట్టలేదు. ఏడ్చి రచ్చచేయలేదు.

ఆ రాత్రంతా అతను కబుర్లు చెబుతూనే వున్నాడు.

ఆమె వింటుందో లేదో కూడ అతను గమనించడం లేదు.

ఆమె మాత్రం వెనక్కి....నాలుగు సంవత్సరాల వెనక్కి వెళ్ళిపోయింది.

* * * *

కిన్నెరసాని!

ఆ వీధికి దీపం!

అందానికి ప్రతి రూపం!

పారిజాతానికి పెంపుడు కూతురు!

ఆమె కోసం-ఆమె పొందుకోసం పారిజాతానికి ఎన్నెన్నో కబుర్లు! ఎన్నెన్నో కానుకలు!

తన పెంపుడు కూతురు నట్టిల్లంతా బంగారం చేసేస్తుందని గర్వపడి పోయింది పారిజాతం.

కిన్నెర తమకి పోటీ అయిపోయిందని వీధిలో చాల మంది అమ్మాయిలు ఉడుక్కున్నారు అసూయతో.

కిన్నెరకి ఏమీ పట్టేది కాదు.

తను అడుగేస్తే నాట్యం అని, తను నవ్వితే ముత్యాలు రాలతాయని తన అందం రంభకైనా లేదని-ఎవరేం చెప్పినా ఆమె నవ్వేది.

ఆ నవ్వులో కల్మషం లేదు!

అతిశయం అంతకన్నా లేదు!

తరతరాల వృత్తి ధర్మమే ఆమెకు తెలుసు!

ఆ రోజు....

ఆమె జీవితాన్ని మార్చేసిన రోజు!

చీకటి పడుతోందగా ఆమె వెలుగు నింపుకుంటూ తయారవుతున్న వేళ! -

ఒక అపరిచిత వ్యక్తిని వెంటబెట్టుకుని పరమేశం వచ్చేడు.

పరమేశం పారిజాతానికి తమ్ముడు వరసవుతాడు.

మందు నిషాలో తూలుతున్న ఆ వ్యక్తిని హాల్లో కూర్చోబెట్టి పరమేశం పారిజాతం పక్కన కూర్చుని గుసగుస లాడేడు.

"అక్కా, ఇతను బంగారుచిలక, ప్రేమించి ఒక బీదపిల్లని పెళ్ళి చేసుకుని ఆస్తిని ఎడం కాల్తో తన్నేసేడు. ఇతని పెళ్ళాం ఆస్తికోసమే ఇతన్ని పెళ్ళి చేసుకుంది. ఆస్తిలేని నువ్వెందుకని చిటికన వేల్తో తోసేసింది. ఇతగాడు ప్రేమ దోమ అంటూ బార్ల వెంబడిపడి పీపాల కొద్దీ తాగేస్తుంటే మెల్లగా మచ్చిక చేసి యిటు తీసుకొచ్చేను. ఇతన్ని గాని మన కిన్నెర మచ్చిక చేసిందంటే మనం ముందు మూడు తరాలు బిజినెస్ మానేసి కాలుమీద కాలేసుకుని తినొచ్చు'

పారిజాతం మూతి బిగించింది.

"ఆస్తిని ఎడం కాల్తో తన్నేసిన ఇతగాణ్ణి మనమేం చేసుకోవాలి?"
అంది హేళనగా.

"నువ్వంత మాటంటావని తెలుసే అక్కా! ఇతను ఆ తండ్రికి ఒక్కగానొక్క కొడుకు. ఆ ముసలోడు బెంగతో మంచమెక్కి కొడుకుని ఒకటే పనిగా కలవరిస్తున్నాడంట! వాడు హరీ మనగానే ఆస్తంతా నాలుగు కాళ్ళమీద నడిచి రాదూ. అందాకా మన చేతిది కాస్త వదిలినా సర్దుకోవాల." అన్నాడు పరమేశం.

పారిజాతం అయిష్టంగానే హాల్లో కొచ్చి చూసింది.

అతను స్పృహలో లేడు.

అతని మెడలో రవ్వలు పొదిగిన పులిగోరు పతకం చేతికి వున్న డైమండ్ రింగు, పల్చటి జేబులోంచి కనిపిస్తున్న వందల కాగితాలు పారిజాతానికి నచ్చేయి.

"తాగున్నాడు, పోగొట్టుకొంటాడేమో, మెలకువ వచ్చేక ఇస్తాను అంటూ వాటిని తీసుకుంది పారిజాతం.

"ఇహ ఒకసే యివ్వడం గాని నాకో వందిటు పడవెయ్యవే అక్కా!" అన్నాడు పరమేశం నవ్వుతూ.

"చాలే సంబడం, ఇతగాడికక్కడ పక్కా వేసేదంటే ముందు ముందు ఎంత ఖర్చవ్వవో! లేని పోని తద్దినం తెచ్చిపెట్టేవు!" అంటూ విసుక్కుంటూ "కిన్నెరా." అంటూ పిలిచింది.

కాలు మువ్వలు ఘల్లుఘల్లుమంటుంటే వాలుజడ ముందు వేసుకుని వచ్చి నిలబడింది కిన్నెర.

'ఇతని పేరు రాజశేఖరమట. గొప్పవాళ్ళబ్బాయి! కాస్త ఇతన్ని కనిపెట్టు." అంది పారిజాతం.

"ఉత్త కనిపెట్టడమే కాదు, కనికట్టు పెట్టినట్లు నీ కాళ్ళ దగ్గర పడివుండేటట్లు చేసుకోవాలే పిల్లా!" అంటూ నవ్వేసి వెళ్ళిపోయేడు పరమేశం.

పారిజాతం లోపలికెళ్లాక కిన్నెర అతన్ని తేరపార చూసింది.

అమాయికమైన మొహం, అందమైన శరీరం, పట్టుదలని సూచించే సూదైన ముక్కు-ముఖ్యంగా ప్రేమకోసం లక్షల ఆస్తిని వదిలేసేడంటే....ఆమెకు చెప్పలేని ఆశ్చర్యం వేసింది.

డబ్బుకోసం నటించమని చెప్పే ఆమె వృత్తి ధర్మం అతని నిజాయితీకి విస్తుపోయింది.

ఆమె కా రాత్రి అతన్ని గురించి విస్మయం, మర్నాడు ఆకర్షణ-తర్వాత ఆరాధన.... అలా అలా పూర్తిగా అతణ్ణి ప్రేమించడం మొదలు పెట్టింది.



నూతన యవ్వనం పొందండి! సంతానవంతులు కండి. చర్మ వ్యాధులనుండి విముక్తులు కండి. హస్త ప్రయోగమువలన కలుగు నరముల బలహీనత, శీఘ్రస్ఖలనము, అంగము చిన్నదగుట, అవసర కాలమందు అసంతృప్తి, సంతానము లేకపోవుట, సమస్త చర్మవ్యాధులకు అద్భుత చికిత్స! పోస్టు ద్వారా చికిత్స కలదు.

"క్యాంపులు": ప్రతి ఆదివారం 'భీమవరం' షణ్ముఖ లాడ్జిలో ఉదయం 8 గం.-నుండి సాయంత్రం 6-30 గం. వరకు. ప్రతి నెల 1 మరియు 16 తేదీలలో 'రాజమండ్రి' హోటల్ అశోకాలో కోటగుమ్మం దగ్గర మధ్యాహ్నం 12 గం. నుండి రాత్రి 9 గం. వరకు.

**డా॥ డి. మార్కండేయులు**

ఆయుర్వేద భిషక్, సెక్స్ & స్కిన్ స్పెషలిస్ట్

పార్కురోడ్, గుడివాడ - 521301

ఫోన్స్ : 522 & 540

అతను మొదట ఆమెను అసహ్యించుకున్నాడు.

తర్వాత విసుక్కున్నాడు.

కాని....ఎందుకో ఎక్కడికీ వెళ్ళిపోలేక పోయేడు.

ఆమె అతని పట్ల చూపిస్తున్న ఓర్పుకి, తన కోసం వృత్తి ధర్మాన్నే త్యజించిన త్యాగానికి అతనికి కొన్నాళ్ళు ఓ రకమైన అపనమ్మకం ఆ తర్వాత విస్మయం అందులోంచి అమృతంలా ప్రేమ ఉద్భవించేయి.

అతనికి కిన్నెర ఒక లోకమైంది!

కిన్నెరకి అతను సర్వమయ్యేడు.

పారిజాతం విసుక్కున్నా ఆమె వినలేదు.

వేశ్యా వృత్తి నుండి విడివడి ఆమె అతనికి తాళికట్టించుకొని భార్యయింది.

ఆమె లోకం ఆమెని హేళన చేసింది. సంపాదించిన డబ్బంతా అతనికోసం ఖర్చు పెట్టింది.

పారిజాతం కోపగించి ఆమెకు దూరంగా వెళ్ళిపోయింది.

అలా సంవత్సరంన్నర అతడు కిన్నెరే లోకంగా బ్రతికేడు.

అప్పుడే సరిగ్గా అతనిభార్య సావిత్రి అతన్ని వెదుక్కుంటూ వచ్చింది.

తన తప్పులు క్షమించమని కాళ్ళమీదపడి ఏడ్చింది.

రాజు అంతరాంతరాల్లో ఇన్నాళ్ళుగా గడ్డ కట్టిన ప్రేమ ఆమె ఏడ్పుకి కరగడం ప్రారంభించింది.

సావిత్రి అప్పటికి వెళ్ళిపోయినా- అతను తిరిగి సుఖంగా బ్రతక లేకపోయేడు.

"నేను.... నేనువెళ్ళిపోతాను !" అన్నాడొక రోజు కిన్నెరతో.

"ఎక్కడికి?" అంది కిన్నెర అశ్చర్యంగా చూస్తూ.

"నా భార్య దగ్గరకి! ఆమె నా కోసం బెంగ పెట్టుకుందట."

కిన్నెర ఆ జవాబు విని నివ్వెర పోయింది.

"నువ్వెళ్ళిపోతే నేనూ బెంగపెట్టుకుంటాను" అంది మొండిగా.

అతను నవ్వేడు.

"ఎందుకు నవ్వుతావు?" అంటూ కోపంగా అడిగింది.

"నువ్వు వృత్తి రీత్యా వేశ్యవు! నీకు బెంగేమిటి?" అన్నాడతను నిరసనగా.

ఆమె కొరడాతో కొట్టినట్లు విలవిల లాడింది. ఆమాటకి.

కళ్ళనిండా సన్నని నీళ్ళు తిరిగేయి

"ఛ. ఏడవకు. నా ఆస్తి వచ్చేసేక నీకు కావాల్సినంత డబ్బిస్తాను" అన్నాడు.

"నేను నిన్ను ప్రేమించేను. నువ్వులేకపోతే బ్రతకలేను" అంది దిగజారిపోతూ.

"అంతకు ముందు?" అతని గొంతులో అవహేళన ఇక అతను ఆగడని ఆమెకు అర్థమయింది.

ఆమె కుప్పలా కూలి పోయింది.

కనిపించని ఆమె మనసు మీంచి అతను రాక్షసంగా అడుగులేసుకుంటూ వెళ్ళి పోయేడు.


పిల్లి పులిలా బ్రతికితే లోకం హర్షిస్తుందేమో గాని పులి పిల్లిలా జీవిస్తే రాళ్ళేసి తరుముతుంది.

వృత్తి ధర్మం విడనాడి కిరాయికొచ్చిన ఓ మగాడి మీద ఆశలు పెంచుకొని సంసారస్త్రీ అవతారం ఎత్తినందుకు గాను ఆమె ఆ వీధి కంతా విరోధి అయ్యింది.

బెంగతో కుష్కించి మంచమెక్కిన కిన్నెరని చూసి గుండె బాదుకుంటూ తిరిగొచ్చింది పారిజాతం.

ఆ రోజునుండి పారిజాతం కిన్నెరని జాగ్రత్తగా కనిపెట్టుకుని తిరిగి మామూలు కిన్నెరసానిగా బ్రతకమని పోరుతూనే వుంది.

తిరిగి యిన్నాళ్ళకి ఆమె మొండిగా పాత జీవితాన్ని ప్రారంభించబోతే, అతను ఆమె జీవితంలోకి అకస్మాత్తుగా పునః ప్రవేశం చేసేడు.




**అరువుతిండి**

సినితారతో విలేఖరి : మొదటి చిత్రంలో చాలా సన్నగా కన్పించారు కాని ఇప్పుడు కొంచెం లావుగా కన్పిస్తున్నారు కారణం ఏమిటి?

సినితార : ఏంలేదు మొదటి చిత్రానికి తిండి ఖర్చు నిర్మాత భరించలేదు కదా!

—అడవి శ్రీనివాసరావు
మచిలీపట్నం

ఆమె తెల్లవార్లూ ఆలోచిస్తూనే వుంది.

"దాని నిజరూపం తెలిసింది. నాకు ఆ[...] రాబోతున్నదని తెలిసి ముందుగా జాగ్రత్తప[...] వగలు పోయింది. దానికి నామీద ప్రేమలేదు[...] ఇక ఎప్పుడూ నిన్ను వదలిపోను! అయ్[...] లాయూ !" అతను తమకంగా ఆమెనుచుట్టుక[...] పోతూ చెప్పేడు.

తూరుపు తెల్లబడుతోంది !

పక్షులు సందడి చేస్తుండే కిన్నెర మెల్లిగ[...] అతన్ని విడిపించుకుని లేచింది.

"లేవండి !"

"ఇప్పుడే ఎందుకు ?" అతనామె కొంగ[...] పట్టుకొని లాగేడు. కిన్నెర సున్నితంగా కొంగ[...] వదిలించుకుని అతని చొక్కా అతనికి అందిస్తూ[...] "పగటిపూట విటుల్ని వుంచడం మా వృత్తి[...] ధర్మంకాదు" అంది.

రాజు కొరడాతో కొట్టినట్లు ఉలిక్కిపడి లేచి[...] 'కిన్నెరా !' అన్నాడు.

"అవును రాజూ ! 'మళ్ళీ మరో జన్మంటూ వుంటే నిన్ను భార్యగా పొందుతాను అమ్మి[...]' అని చెప్పడానికి నువ్వు దేవదాసువి కావొచ్చు[...] నేను చంద్రముఖిని కాదు. మా వృత్తికి మనసు[...] ఎంత అడ్డమో నాకు తెలిసింది. రాత్రి ఇక్కడ[...] వున్నందుకు వందరూపాయిలు అక్కడ పెట్టి[...] వెళ్ళు!" అందామె కర్కశంగా.

అతను కాస్సేపు నిశ్చేష్టుడయినట్లుగా చూసి[...] "నన్ను క్షమించలేవా ?" అన్నాడు దీనంగా.

ఆమె నిరసనగా నవ్వింది.

"క్షమాపణ ! ఒక చిన్న మాటతో గుండెకి[...] పెట్టిన గాట్లు మానవురాజూ ! మన జీవితాని[...] గతం గతమే ! తిరిగి ఆ తీయని రోజులింక[...] రావు ! రాబోవు !" అంది.

అతను తలదించుకుని వందరూపాయల[...] మంచమ్మీద పెట్టి వెళ్ళిపోతుంటే అతను కని[...]పించే వరకు ఆమె చూస్తూనే నిలబడింది.

రెప్పవేయకుండా చూడటం వల్లనో, గుండె[...] కలుక్కు మనడంవల్లనో ఆమె కంట్లో తిరిగి[...] నీరు చెంపమీదికి ఒకే ఒక బిందువుగా జా[...] అవిరయ్యింది.